అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY
హైదరాబాద్ సంచిక: 02 సంపుటి: 222 తేదీ: ఆదివారం 24 - 05 - 2026 ఎడిటర్: ఎం రవీందర్ పేజీలు: 06 వేల: 04

విశ్వసేన వాయిస్, దిన పత్రిక
లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల , నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నెంబర్: 9440701703

# తాగునీటి సమస్యలపై బీఆర్ఎస్ ధర్నా

- ఖైరతాబాద్ జలమండలి కార్యాలయం ఎదుట నిరసన
- జంటనగరాల్లో నీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న డిమాండ్
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన
- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు






**విశ్వసేన వాయిస్, మే 23, హైదరాబాద్:** జంటనగరాల్లో తీవ్రంగా నెలకొన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ శనివారం ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించింది. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన

2

# ఏపీలో హరిత విప్లవం



- పవన్ కళ్యాణ్ దూరదృష్టితో భారీ హరిత సమరం
- 2.5 కోట్ల సీడ్ బాల్స్ పంపిణీకి అటవీ శాఖ సన్నాహాలు
- పచ్చదనం, జీవ వైవిధ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం





**విశ్వసేన వాయిస్, మే 23, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌ను మరింత పచ్చగా, పర్యావరణ హిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భారీ హరిత ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి

2

# ప్రజల భద్రతే పోలీసింగ్ లక్ష్యం

- లింగంపేట్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ
- బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ సూచనలు
- పారదర్శక సేవలందించాలన్న అధికారులకు ఆదేశాలు
- బక్రీద్ సందర్భంగా శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి




2

**విశ్వసేన వాయిస్, మే 23, కామారెడ్డి:** ప్రజలకు భద్రత కల్పించడం, బాధితులకు భరోసా ఇవ్వడమే పోలీసింగ్ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ అన్నారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# ఏపీలో హరిత విప్లవం

మొదటి పేజీ తరువాత

పవన్ కళ్యాణ్ దూరదృష్టితో అటవీ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే ఈ మహత్తర కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమాలు నిర్వహించేందుకు అటవీ శాఖ ముమ్మర సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు మహిళా సంఘాలు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, పర్యావరణ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరూ ఈ హరిత సమరంలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తోంది. జూలై, ఆగస్టు వర్షాకాలాన్ని పూర్తిగా వినియోగించుకునేలా అటవీ శాఖ కార్యాచరణ రూపొందించింది. డ్రోన్ల సాంకేతికత, ప్రత్యక్ష చల్లింపు పద్ధతులు, మానవ వనరుల సహాయంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా విత్తనాల పంపిణీ చేపట్టనున్నారు. అడవులు, కొండప్రాంతాలు, ఖాళీ భూములు, పర్యావరణ పరిరక్షణ అవసరమైన ప్రాంతాల్లో ఈ సీడ్ బాల్స్ చల్లేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం పెంపు, జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత సాధన ప్రధాన లక్ష్యాలుగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడం, భూసారాన్ని కాపాడటం, వర్షపాతం పెంపు, పక్షులు మరియు వన్యప్రాణులకు సహజ వాతావరణం కల్పించడం వంటి అనేక ప్రయోజనాలు ఈ కార్యక్రమం ద్వారా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అటవీ శాఖ అధికారులు ఇప్పటికే జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశారు. విత్తనాల ఎంపిక నుంచి వాటి తయారీ, నిల్వ, పంపిణీ వరకు ప్రతి దశను శాస్త్రీయంగా అమలు చేయనున్నారు. స్థానిక వాతావరణానికి అనుకూలమైన మొక్కల విత్తనాలను ఎంపిక చేసి పెద్ద ఎత్తున సీడ్ బాల్స్ తయారు చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మనమందరం చల్లే ప్రతి విత్తన బంతి భవిష్యత్తు తరాలకు ఇచ్చే జీవ హామీ" అని పేర్కొన్నారు. పచ్చని ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

# తాగునీటి సమస్యల పై బీఆర్ఎస్ ధర్నా

మొదటి పేజీ తరువాత

కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నగరంలోని అనేక కాలనీలు, బస్తీల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. వేసవి తీవ్రత పెరుగుతున్న సమయంలో ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. నీటి కొరతతో ప్రజలు గంటల తరబడి ట్యాంకర్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాల్లో తాగునీటి సమస్య రోజురోజుకు మరింత తీవ్రమవుతోందని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే అన్ని ప్రాంతాలకు సమయానికి తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పాల్గొన్న నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. నీటి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జలమండలి కార్యాలయం పరిసర ప్రాంతాల్లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులో ఉంచారు. తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ప్రజల భద్రతే పోలీసింగ్ లక్ష్యం

మొదటి పేజీ తరువాత

శనివారం లింగంపేట్ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన ఆయన స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా బాధితులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సానుభూతితో విని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరిగేలా పనిచేయాలని తెలిపారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసుల పురోగతి, రికార్డుల నిర్వహణ, పెండింగ్ అంశాలపై ఎస్పీ ఆరా తీశారు. కేసుల విచారణలో జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. మత సామరస్యాన్ని కాపాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పండుగల సమయంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా పోలీసులు అప్రమత్తంగా పనిచేయాలని ఎస్పీ పేర్కొన్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ మరింత పెంచి అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుబడి పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు.

# రైతులకు ఆధునిక సాంకేతికత



**విశ్వసేన వాయిస్, మే 23, హైదరాబాద్:** రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన విత్తన వారోత్సవాలు-2026 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన మూల విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు మంత్రి విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీని సందర్శించారు. డ్రోన్ల వినియోగంపై జరుగుతున్న పరిశోధనలు, భవిష్యత్ వ్యవసాయ రంగంలో వాటి ప్రాధాన్యంపై శాస్త్రవేత్తలతో చర్చించారు. వ్యవసాయ రంగంలో కూలీల కొరత పెరుగుతున్న నేపథ్యంలో డ్రోన్ ఆధారిత వ్యవసాయ పద్ధతులు రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఎస్‌బీఐ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో ఏర్పాటు చేసిన రోబోటిక్స్, సెన్సార్ ఆధారిత ప్రయోగశాలను కూడా మంత్రి పరిశీలించారు. రైతులతో నిరంతరం మమేకమై వారి సమస్యలకు పరిష్కారాలు అందించాలని శాస్త్రవేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య, పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరామ్, డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ నీలిమ, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ వై. చంద్ర మోహన్ తదితర శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలి



విశ్వసేన వాయిస్, మే 23, తిరుమలాయపాలెం: ఏఐకేఎంఎస్ పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామ కూలీలతో కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, భూమిలేని కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు జీవన భృతి ఇవ్వాలి రైతు భరోసాని ఇవ్వాలి. పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఏప్రిల్ మే 2 నెలలు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని 50 శాతం అదనంగా కూలి ఇవ్వాలి. ఉపాధి పని స్థలాలలో కనీస సౌకర్యాలు త్రాగునీరు టెంట్లు వైద్య పరమైన సౌకర్యాలు కల్పించాలి. ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయిస్తూ 200 రోజులు పని దినాలు కల్పించాలి దినసరి కూలి 600 ఇవ్వాలి. కూలీలందరికీ జీవిత బీమా కల్పించాలి. నిత్యవసర సరకుల ధర లన్నింటిని నియంత్రించాలి. కూలీలందరికీ ఆత్మీయ భరోసా అందించాలి. జిరామ్ జి పథకాన్ని తొలగించి మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి నాట్లు కోతలు కలుపు వివిధ వ్యవసాయ అవసరాలకు ఉపాధి హామీ పథకాలను అమలు చేయాలి ఫోటో క్యాప్చర్ను రద్దు చేయాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# వివోఏలకు కనీస వేతనం అమలు చేయాలి

## వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల



విశ్వసేన వాయిస్, మే 23, తిరుమలాయపాలెం: తెలంగాణ రాష్ట్రంలో వివో ఏ లకు కనీస వేతనం అమలు చేయాలని పని భారాన్ని తగ్గించి వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి పెన్షన్ విధానాన్ని అమలు చేసి వివోఏల వేతనాన్ని నేరుగా వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని పలు డిమాండ్లతో మే 18 నుండి చేస్తున్న సమ్మె రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని వివో ఏలు బస్టాండ్ సెంటర్లో దీక్షకు దిగారు ఈ సందర్భంగా వివోఏల జేఏసీ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్న వివోఏల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంగా ఉందని వివోఏలు ఏళ్ల తరబడి 500 నుంచి 1500 వరకు పనిచేశారని ప్రస్తుతం 5000 రూపాయలు ఇస్తున్నారని వివోఏల పనికి తగ్గ వేతనం అమలు చేసి కనీసం 20 వేల రూపాయలు ఇవ్వాలని వారి వేతనాన్ని నేరుగా తమ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని ఇన్సూరెన్స్ అమలు చేయాలని 57 ఏళ్లు దాటిన వివోఏ ల కు పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష నిర్వహిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రులు స్పందించి వివోఏల డిమాండ్లను అమలు చేసే దిశగా సానుకూలంగా స్పందించాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏ ల జేఏసీ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల, గుగ్గిళ్ళ ఉమా, పోలిశెట్టి అరుణ, రమణ, రాంబాయి, బొడ్డు కుసుమ, సామినేని కరుణ, మేకల కృష్ణవేణి, పోలూరి విజయలక్ష్మి, కలమ్మ, జ్యోతి, కుమారి, శ్రీలత, లలిత తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ క్లైయిమ్స్ వెంటనే పరిష్కరించాలి

## టి యు సి ఐ





విశ్వసేన వాయిస్, మే 23, ఖమ్మం: శుక్రవారం ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్లో భవననిర్మాణ కార్మికుల అడ్డవద్ద కరపత్రం ఆవిష్కరణ చేసి ప్రచారం నిర్వహించడం జరిగింది టి యు సి ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా నాయకులు పేరబోయిన వెంకన్న పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఉన్న కార్మికులకు పూర్తిస్థాయిలో ఫలితాలు అందడం లేదు. రాష్ట్రంలో ఉన్న కార్మికులందరికీ బిఓసి కార్డులు లేవు కార్డు తీసుకున్న కార్మికులు రెన్యువల్సు చేసుకోలేకపోతున్నారు కార్డు ఉండి రెన్యువల్ అయినా కార్మికులకు క్లైయిమ్స్ సక్రమంగా అందడం లేదు. ఏ రకంగా చూసిన నిరక్షరాసులైన భవన నిర్మాణ కార్మికులకు సులభతరంగా లబ్ధి దొరకడం లేదు దాంతో తీవ్రమైన నష్టాలకు గురవుతున్నారు. 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికుడికి కార్డు ఉపయోగపడటం లేదు. భవన నిర్మాణ కార్మికుడిగా నెలకు1000 చొప్పున సంవత్సరానికి 12 రూపాయలు చెల్లిస్తున్న ఆ కార్మికుడికి పెన్షన్ సౌకర్యం లేదు ప్రభుత్వ వాగ్దానంలో భాగంగా సహజంగానే పెన్షన్లు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు కార్మికుడిగా నమోదు చేసుకున్నప్పటికీ పెన్షన్లు ప్రకటించడానికి ప్రభుత్వం వెనకాడుతున్నది. చలిలో వణుకుతూ, వానలో తడుస్తూ, ఎండలో ఎండుతూ, ఆరుగాలం కష్టపడి నిర్మాణాలు ( ప్రాజెక్టులు, పెద్ద పెద్ద బిల్డింగులు) చేస్తున్న జాతి నిర్మాణం కోసం కృషి చేస్తున్న పెన్షన్ ఇవ్వడం లేదు 60 సంవత్సరాల పైబడిన వారికి నెలకు 9000 పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నాం. మరియు ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్, సహజ మరణం, పథకాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈనెల 25 వ తేదీన చలో హైదరాబాద్ ను అన్ని గ్రామాలలో ఉన్న భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘాలు వేముల ఉపేందర్, నరసయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

అను దినం - జనం వాయిస్
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# యువతలో తగ్గిపోతున్న నిద్ర సమయం

- అర్ధరాత్రి వరకు మేల్కొంటున్న యువత
- మొబైల్, ఉద్యోగ ఒత్తిడితో దెబ్బతింటున్న ఆరోగ్యం
- నిద్రలేమితో పెరుగుతున్న మానసిక సమస్యలు




**విశ్వసేన వాయిస్, మే 22, హైదరాబాద్:** ఒకప్పుడు రాత్రి సమయానికి నిద్రపోవడం సహజ జీవన విధానంలో భాగంగా ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా యువతలో నిద్ర సమయం రోజు రోజుకు తగ్గిపోతుండటం వైద్య నిపుణులను ఆందోళనకు గురిచేస్తోంది. అర్ధరాత్రి వరకు మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ఆటలు, చిత్రాలు, ఉద్యోగ పనులు, చదువులతో గడపడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. చాలా మంది యువత రోజుకు అవసరమైన నిద్ర పొందడం లేదని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. రాత్రివేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉండటం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి దక్కడం లేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోందని చెబుతున్నారు. మొబైల్ ఫోన్లు యువత నిద్రను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్రధాన కారణాల్లో ఒకటిగా మారాయి. పడుకునే ముందు గంటల పాటు సామాజిక మాధ్యమాల్లో గడపడం, చిన్న వీడియోలు చూడడం, ఆటలు ఆడడం వల్ల మెదడు విశ్రాంతి స్థితికి వెళ్లడం లేదని నిపుణులు చెబుతున్నారు. మొబైల్ తెర నుంచి వచ్చే కాంతి నిద్రకు అవసరమైన హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తోందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. దీంతో రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయం ఆలస్యంగా లేవడం అలవాటుగా మారుతోంది. కొన్ని సందర్భాల్లో నిద్రపోయిన తర్వాత కూడా మధ్య మధ్యలో మేల్కొనే పరిస్థితులు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ అలవాట్లు దీర్ఘకాలంలో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

ఉద్యోగ ఒత్తిడి కూడా యువత నిద్రను దూరం చేస్తున్న మరో ప్రధాన కారణంగా మారింది. ముఖ్యంగా సమాచార సాంకేతిక రంగం, ప్రైవేటు సంస్థలు, రాత్రి విధులు నిర్వహించే ఉద్యోగాల్లో పనిచేసే యువత ఎక్కువగా నిద్రలేమితో బాధపడుతున్నారు. ఇంటి నుంచి పనిచేసే విధానం పెరగడంతో పని సమయాలకు పరిమితులు లేకుండా పోయాయని ఉద్యోగులు చెబుతున్నారు. పనిభారం, లక్ష్యాల ఒత్తిడి, ఉద్యోగ భయం కారణంగా చాలామంది రాత్రివేళల్లో కూడా మానసిక ఒత్తిడితోనే ఉంటున్నారు. విద్యార్థుల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పరీక్షల ఒత్తిడి, అదనపు శిక్షణ తరగతులు, పోటీ పరీక్షల సిద్ధత కారణంగా చాలా మంది విద్యార్థులు రాత్రి వేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉంటున్నారు. దీంతో శరీరానికి అవసరమైన విశ్రాంతి పూర్తిగా తగ్గిపోతోందని నిపుణులు పేర్కొంటున్నారు. నిద్రలేమి కేవలం అలసటకే పరిమితం కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సరిపడ నిద్ర లేకపోతే మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని చెబుతున్నారు. అలాగే జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత కోల్పోవడం, కోపం పెరగడం, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలు కూడా ఎక్కువవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. కొంతమంది యువతలో ఒంటరితనం, ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం వంటి పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయని మానసిక వైద్యులు హెచ్చరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇప్పుడు మొబైల్ వినియోగం పెరగడంతో నిద్రలేమి సమస్య వేగంగా విస్తరిస్తోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిద్ర సమస్యను చిన్న విషయంగా తీసుకోవద్దని వైద్యులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, పడుకునే ముందు మొబైల్ వినియోగాన్ని తగ్గించడం, రాత్రివేళ తేలికపాటి ఆహారం తీసుకోవడం, రోజూ కొంతసేపు వ్యాయామం చేయడం వంటి అలవాట్లు మంచి నిద్రకు సహాయపడతాయని చెబుతున్నారు. అలాగే మానసిక ప్రశాంతత కోసం కుటుంబ సభ్యులతో సమయం గడపడం, ప్రకృతికి దగ్గరగా ఉండడం కూడా అవసరమని సూచిస్తున్నారు. ఆధునిక జీవనశైలిలో డబ్బు, ఉద్యోగం, వినోదం ఎంత ముఖ్యమో ఆరోగ్యానికి నిద్ర కూడా అంతే అవసరమని యువత గుర్తించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.






# అంగరంగ వైభవంగా సినీ ప్రముఖుల చేతుల మీదగా

# "ఆత్మకథ" టైటిల్, ట్రైలర్ లాంచ్ ఈవెంట్



వారాహి ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై సోమేష్ నిర్మాతగా శ్రీనివాస్ బం(డెడ్డి రచనా దర్శకత్వంలో రానున్న చిత్రం ఆత్మ కథ- యాన్ అన్ టోల్డ్ స్టోరీ, సినీ ప్రముఖులు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదగా ఈ చిత్ర టైటిల్, అలాగే ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. జెమిని సురేష్ హీరోగా రూప హీరోయిన్ చేయగా 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృధ్వి, సమ్మెట గాంధీ, షకలక శంకర్, తాగుబోతు రమేష్, ధనరాజ్, నాగ మహేష్, బలగం విజయలక్ష్మి, శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ కార్యక్రమానికి తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ గారు, నటుడు కె.వి ప్రదీప్, నటి కరాటే కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. శ్రేయాంశ్ సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి గోపి డిఓపిగా చేయగా రాఘవేంద్ర రెడ్డి ఎడిటింగ్ చేశారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కానుంది.

ఈ సదర్భంగా దర్శకుడు శ్రీనివాస్ గుం(డెడ్డి మాట్లాడుతూ... "నేను ఇతర భాషలలో కూడా సినిమాలు చేశాను. ప్రతి సినిమాకు నా వెనుక ఉండి నన్ను సపోర్ట్ చేస్తూ వచ్చిన వ్యక్తి మా అన్నయ్య ప్రసన్న గారు, చెప్పిన బడ్జెట్ లో ఒక సినిమా చేశాను అంటే దానికి ఎంతో మంది సహకారం ఉండటం వల్లనే. అలాగే చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ సమయంలో నాకు ఎంతో సహాయం చేసిన వ్యక్తి రామకృష్ణ అన్నయ్య ఈ చిత్ర నిర్మాత మా ఇంటి ఓనర్, ఆయన కుమారుడే ఈ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. సినిమాకు దబ్బింగ్ తప్పించి మిగతా అన్ని పనులు నేను ఇంట్లోనే చేసుకుంటాను. మా పిల్లలు కూడా మంచి టెక్నీషియన్స్, దాని వల్ల నా నిర్మాతకు బడ్జెట్ తగ్గుతుంది. నా ప్రతి కథ, డైలాగ్స్ నేనే రాసుకుంటా. పోస్ట్ ప్రొడక్షన్ నేనే చేసుకుంటా. నిర్మాత ఇచ్చిన డబ్బు తీసుకున్నాను. కళామ్మ తల్లి నాకు, నా కుటుంబానికి అన్నం పెట్టింది. చాలా చిన్న స్థాయి నుండి ఇక్కడ వరకు వచ్చాను. నిరంతరం ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటాను. సినిమాకు సటీనటులు, సంకేతాక నిపుణులు సినిమాకు బాగా సహకరించారు. ఈ సినిమాను అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు మాట్లాడుతూ... వారాహి ఎంటర్టైన్మెంట్స్ వస్తున్న ఆత్మకథ చిత్రం ఒక సామాన్యుడిది. దర్శకుడు శ్రీనివాస్ తమ పిల్లలు కూడా ఇదే ఇండస్ట్రీలో ఉండటంతో వారి సహాయంతో నిర్మాతకు బడ్జెట్ పెరగకుండా ఈ సినిమాకు ఎంతో బడ్జెట్ తగ్గించి వేడి చేశారు. అలాగే నిర్మాత, సంగీత దర్శకుడు కూడా సొంతవారు కావడం విశేషం, రసమయి బాలకిషన్ గారు ఈ కార్యక్రమానికి రావడం సంతోషకరం, జెమిని సురేష్ మొదటి నుంచి చాలా కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి. రామక్రిష్ణ గారు చిత్ర పరిశ్రమకు చాలా సేవ చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరూ బావుండాలని, అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు కెవి ప్రదీప్ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమంలో పాల్గొనడం, అందరిని కలవడం చాలా సంతోషం నిర్మాత సోమేష్ గారితో నాకు ఎంతో కాలం నుండి నుంచి అనుబంధం ఉంది. ఆయన కొదుకు ఈ సినిమాకు సంగీతం అందించడం చాలా ఆనందకరం. శ్రేయాంశ్ మంచి స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను, సురేష్ తో కలిసి గతంలో పని చేశాము. ఆయన ఈ సినిమాతో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను. థియేటర్ వెళ్ళి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను" అన్నారు.

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గారు మాట్లాడుతూ... "అత్మకథ చిత్ర టైటిల్ లాంచ్ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన చిత్ర బృందానికి నా ధన్యవాదాలు, ఎన్నో చిత్ర కార్యక్రమాలకు వచ్చాను కానీ ఈ చిత్ర బైటిల్ నన్ను ఎంతగానో ఆకర్షించింది. ఈరోజుల్లో ఇటువంటి కథను ప్రేక్షకులకు చెప్తున్న శ్రీనివాస్ గారికి చాలా ధైర్యం. ఇటువంటి దర్శకులు దొరకడం నిర్మాతకు అదృష్టం, చిన్న వయసులో సినిమాకు సంగీతం అందించిన శ్రేయాంశ్ కు ఆల్ ది బెస్ట్, జెమిని సురేష్ మంచి నటుడు. విజయ లక్ష్మి గారు నాకు ఎంతోకాలం నుండి పరిచయం. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు సమ్మెట గాంధీ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం, దర్శకులు నాకు కథ చెప్పినప్పుడు కథలో అత్మ నేను అని చెప్పినప్పుడు సినిమాలో నేను కనిపిస్తానా అనుకున్న కాని సినిమా అంతా నా చుట్టూ తిరుగుతుంది అని సంతోషించాను. కేవలం 3 లొకేషన్స్ లో ఈ సినిమా ఇంత గొప్పగా చేయడం పెద్ద విషయం, నటీనటులు, సాంకేతిక నిపుణులు చాలా కష్టపడి ఈ సినిమా చేశారు. ఈ సినిమాకు మంచి విజయం ఇచ్చి నిర్మాతకు కాలుస వర్షం కురవాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటి కరాటే కళ్యాణి మాట్లాడుతూ... " అమ్మాయిల కలల రాకుమారుడు జెమినీ సురేష్ గారి కోసం నేను ఈ కార్యక్రమానికి వచ్చాను, ఈయనకు మంచి పాట పడితే ఆయన స్థాయి వేరేలా. ఉంటుంది. ఈ రోజుల్లో నిర్మాతను బాగా దూసుకునే దర్శకులు దొరకడం చాలా కష్టం. అటువంటి దర్శకులు శ్రీనివాస్ గారు జెమిని సురేష్ కు హీరోగా మంచి అవకాశం ఇచ్చారు. ఈ వేదిక మీద ఉన్న అందరూ చాలా గొప్పవారు, పవన్ కళ్యాణ్ గారు నమ్మిన వారాహి అమ్మవారి పేరుపై బ్యాసర్ ఉండటంతో అమ్మవారి ఆశీస్సులు తప్పకుండా ఉంటాయి. సినిమాలో సంగీతం చాలా బావుంటుంది అని అనుకుంటున్నాను" అన్నారు.

నటుడు కుమనన్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. దర్శకులు శ్రీనివాస్ గారికి మొహంలో ఎప్పుడూ నవ్వుతూ ఉండే ఒక కల ఉంటుంది. ఆ నవ్వుకి ఆర్టిస్టులు అందరూ ఒప్పేసుకుంటారు. తన కుటుంబం సభ్యులతో అలాగే నిర్మాత కుటుంబం సభ్యులతో కలిసి పనిచేస్తూ వేయించుకుని ఈ సినిమా చేసిన శ్రీనివాస్ గారికి మంచి పేరు రావాలని, సినిమా మంచి విజయం సాధించాలని..
కోరుకుంటున్నాను. సురేష్ ఇంకా పైకి ఎదగాలని కోరుకున్నాను, అలాగే గాంధీ గారు అంటే నాకు ఎంతో అభిమానం. మా ప్రయాణం సైరా నరసింహారెడ్డి చిత్రం నుండి ఉంది. ఆయన ఘంటసాల గారిలా పద్యాలు పడతారు. సినిమాను థియేటర్కు వెళ్లి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు జెమిని సురేష్ మాట్లాడుతూ... "సెప్టెంబర్ 7, 2005న హైదరాబాద్కు వచ్చి యాంకర్, డబ్బింగ్ ఆర్టిస్ట్, క్రియేటివ్ డైరెక్టర్ స్థాయి నుంచి కష్టపడి ఈరోజు 'ఆత్మకథ' సినిమా ద్వారా ప్రధాన హీరోగా మారాను, హీరోగా అవకాశం ఇచ్చిన దర్శకుడు శ్రీనివాస్, నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాత సోమేష్, అలాగే తదుపరి చిత్రం 'బ్లాక్ మెయిల్ నిర్మాత అవినాష్ కూనపరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు, సమ్మెట గాంధీ, కరాటే రాటే కళ్యాణి, హీరోయిన్ రూప, డీఓపీ గోపి, ఎడిటర్ సతీష్, 'వేదిక' డైరెక్టర్ రాజవంశీ, స్నేహితులు హేమంత్, ప్రకాష్ను ధన్యవాదాలు, అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేసి వచ్చిన వెంటనే నాకు ఈ సినిమాలో హీరోగా అవకాశం రావడం పూర్తిగా శివుడి ఆశీర్వాదంగా భావిస్తున్నాను. తెలుగు సినిమా అనేది ఇంట్లో వేడి అన్నంలో తినే పప్పు, అవకాయ, నెయ్యి లాంటిది. ఒక ఇంట్లో జరిగే కథగా రూపొందిన 'ఆత్మకథ కామన్ మ్యాన్ ఎమోషన్స్, భయం, వినోదంతో కూడిన అద్భుతమైన కుటుంబ కథా చిత్రం, గత 20 ఏళ్లుగా సన్ను ఆదరించిన జెమినీ కిరణ్ గారికి, సహాయకులకు, మీడియాకు పాదాభివందనాలు. ఈ సినిమాను తప్పకుండా థియేటర్లలో చూసి ఆదరించాలని

(ప్రేక్షకులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

నటీనటులు : జెమిని సురేష్, రూప, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృధ్వి, సమ్మెట గాంధీ, షకలక శంకర్, తాగుబోతు రమేష్, ధనరాజ్, నాగ మహేష్, బలగం విజయలక్ష్మి శ్రీనివాస్ నాయుడు తదితరులు.

సాంకేతిక నిపుణులు :
కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, దర్శకత్వం: శ్రీనివాస్ గుం(డెడ్డి
బ్యానర్: వారాహి ఎంటర్టైన్మెంట్స్ (ప్రైవేట్ లిమిటెడ్
నిర్మాత: అర్థం వారాహి సోమేష్
సంగీత దర్శకుడు: శ్రేయాంశ్
ఎడిటర్: రాఘవేంద్ర రెడ్డి
డి ఓ పి : గోపి
లిరిసిస్ట్: ఉమా వంగూరి (యుఎస్ఎ)
విఎఫ్ఎక్స్: చరణ్ గుం(డెడ్డి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: బాబా శంకర్
పబ్లిసిటీ డిజైనర్: దాడి త్రినాథ్
యాక్షన్ : దేవరాజ్ మాస్టర్
కొరియోగ్రఫీ: రెక్కీ మాస్టర్
పిఆర్వో: మధు విఆర్
డిజిటల్ మార్కెటింగ్: డిజిటల్ దుకాణం